శుక్రవారం 29 ఆగస్టు 2025

తెలంగాణ గీతం

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 72 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

విలేకరులు కావలెను

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834

ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టండి

- స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితాపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపు
- బీఆర్ఎస్ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడవచ్చు
- ఓటర్ జాబితాలో పేరు లేని వారు తమ అభ్యంతరాలను చెప్పుకోవడానికి తక్కువ గడువు విధించడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తుంది
- ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను మీడియా సమావేశాల ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి

అధికారులు అప్రమత్తం

- వర్షాలు, వరదలు, ఉత్పన్నమైన పరిస్థితులుపై సీఎం రేవంత్ సమీక్ష
- వరద ప్రభావిత జిల్లాల్లోని అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు తక్షణం చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- స్థానికంగా ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా సహాయక చర్యలను ముమ్మరం చేయాలి

హైదరాబాద్

రాష్ట్రంలో పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు, ఉత్పన్నమైన పరిస్థితులు, సహాయక చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జూబ్లీహిల్స్ నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శీతక్క, తెలంగాణ చీఫ్ సెక్రటరీతో పాటు, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. వరద ప్రభావిత జిల్లాల్లోని అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు తక్షణం చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజలను అప్రమ త్తం చేయడమే కాకుండా సహాయక చర్యలను ముమ్మరం చేయాలని చెప్పారు.



50 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

- ట్రక్కుల్లో కుళ్లిపోతున్న 50 కోట్ల ఖరీదైన యాపిల్స్
- వర్షాలు, కొండచరియలు విరిగిపడడం వల్ల హిమాచల్ ప్రదేశ్‌లో పరిస్థితి దారుణం
- వేల సంఖ్యలో రోడ్డుపై వాహనాలు
- కీలకమైన నిత్యావసరాలు తీసుకెళ్తున్న ట్రక్కులు చాలా రోజుల నుంచి కదలడం లేదు
- దీంతో ఢిల్లీ, ఎన్సీఆర ప్రాంతానికి సరఫరా దెబ్బతిన్నది
- చండీఘడ్-మనాలీ హైవేపై పలు ప్రాంతాల్లో రోడ్డు బ్లాక్

వాణిజ్యం ఇప్పుడో ఆయుధం

టారిఫ్‌లపై రఘురాం రాజన్ కీలక వ్యాఖ్యలు

"టారిఫ్‌ల భారం భారత్‌కు ఓ మేలుకొలుపు లాంటిది

ఏ దేశంపైనా విస్తృతంగా ఆధారపడకూడదు

యూఎస్‌తో వాణిజ్యం కొనసాగిస్తూనే ఐరోపా, ఆఫ్రికా వంటి దేశాలపైనా దృష్టి సారించాలి

మూసీ మాస్టర్ ప్లాన్

- సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు
- గేట్ వే ఆఫ్ హైదరాబాద్, గాంధీ సరోవర్ అభివృద్ధితో పాటు జంక్షన్ల ఏర్పాటు, రోడ్ల అభివృద్ధిపై అధికారులకు సీఎం పలు సూచనలు
- వచ్చే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూసీ నదీ పరివాహక అభివృద్ధి
- అభివృద్ధి పర్యావరణహితంగా ఉండేలా ప్రణాళికలు
- త్వరగా డీపీఆర్ సిద్ధం చేసి పనులు మొదలు పెట్టాలి

హైదరాబాద్

మూసీ రివర్ డెవలప్‌మెంట్‌పై జూబ్లీహిల్స్ నివాసంలో తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, సిఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఏంఎఅండ్‌యూడీ సెక్రటరీ (హెచ్ఎండీఏ ఏరియా) ఇలంబర్తి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ కె. శశాంక, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి ఎండీ అశోక్ రెడ్డి, ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, జెఎండీపీ గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ మాస్టర్ ప్లాన్‌ను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గేట్ వే ఆఫ్ హైదరాబాద్, గాంధీ సరోవర్ అభివృద్ధితో పాటు జంక్షన్ల ఏర్పాటు, రోడ్ల అభివృద్ధిపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. సిగ్నల్ రహిత జంక్షన్లను ఏర్పాటు చేయాలన్న సీఎం.. వచ్చే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూసీ నదీ పరివాహక అభివృద్ధి జరగాలన్నారు. గాంధీ సరోవర్ అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన సీఎం రేవంత్.. అభివృద్ధి పర్యావరణ హితంగా ఉండేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. మీరాలం చెరువు అభివృద్ధి, ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణ - మిగతా3లో

చైనా పర్యటనకు ప్రధాని మోదీ

- జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం
- టియాంజిన్ లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు.
- తొలిరోజు అంటే ఆగస్టు 31న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోదీ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడి
- ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ఏడేళ్లలో ఇదే తొలిసారి.

అసెంబ్లీలో కాళేశ్వరం ఫైట్

- కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఈపాటికే రాష్ట్ర ప్రభుత్వానికి అందింది
- ఈ నెల 30 నుంచి.. అసెంబ్లీ తాజా సెషన్ మొదలవబోతోంది
- స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు.. కాళేశ్వరం కమిషన్ నివేదిక మీద కూడా ఈసారి చర్చించబోతున్నారు.
- 29న కేబినెట్ మీటింగ్, 30నుంచి అసెంబ్లీని సమావేశ పరచాలని డిసైడ్ అయ్యింది రేవంత్ సర్కార్.

వానలతో అతలాకుతలం

- వర్షం ధాటికి కొండ ప్రాంతాల నుంచి విపరీతంగా వరద
- పెద్ద పెద్ద భవనాలు కుప్ప కూలిపోయాయి
- వంతెనలు ధ్వంసమయ్యాయి
- గ్రామాలకు గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయాయి.

హైదరాబాద్

ఆకాశానికి చిల్లుపడ్డట్టు.. వరుణ దేవుడికి పట్టరాని కోపం వచ్చినట్టు.. కుండ పోత వాన.. జోరైన జడివాన.. మిన్నూ మన్నూ ఏకం చేసే విధంగా వర్షం కురిసింది. వర్షం ధాటికి కొండ ప్రాంతాల నుంచి వరద విపరీతంగా వచ్చింది. చెట్లు కొట్టుకు వచ్చాయి. రోడ్లు నామరూపాలు లేకుండా పోయాయి. పెద్ద పెద్ద భవనాలు కుప్ప కూలిపోయాయి. వంతెనలు ధ్వంసమయ్యాయి. గ్రామాలకు గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయాయి.జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ లో ప్రస్తుతం విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. కొద్దిరోజుల క్రితమే ఈ రాష్ట్రాలలో క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. వర్షాలు విపరీతంగా కురవడంతో ఈ రాష్ట్రాలలో విపరీతమైన నష్టం చోటుచేసుకుంది. కనివిని ఎరుగని స్థాయిలో జమ్ము కాశ్మీర్, హిమాచల్ - మిగతా3లో

ఆన్‌లైన్ గేమింగ్ చట్టానికి 30న తొలి పరీక్ష!

- ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ తీవ్ర ఆందోళన, ప్రతిపక్షాల అభ్యంతరాలను పట్టించుకోకుండా ఆన్‌లైన్ గేమింగ్ నిషేధ చట్టాన్ని తీసుకొచ్చింది కేంద్రం
- అయితే ఈ చట్టానికి న్యాయస్థానంలో తొలి పరీక్ష ఎదురుకాబోతోంది
- డబ్బు ప్రమేయం లేని ఈ-స్పోర్ట్స్‌కు మాత్రమే చట్టబద్ధత ఉంటుంది
- మానసికోల్లాసం, నైపుణ్యాభివృద్ధి కోసం సోషల్, ఎడ్యుకేషన్ గేమ్స్‌ను ఆడుకోవచ్చు.

విజయ్‌ను చుట్టుముడుతున్న కేసులు

చెన్నై : తమిళనాడు భవిష్యత్తును సమూలంగా మార్చడానికి రాజకీయాల్లోకి వచ్చారు టీవీకే అధినేత విజయ్. తమిళ చిత్ర పరిశ్రమలో సుప్రసిద్ధ నటుడిగా విజయ్ కి పేరుంది. రజనీకాంత్ తర్వాత ఆ స్థాయిలో అతనికి అభిమానుల ప్రోత్సాహం ఉంది. అందువల్లే అతడు టీవీకే పేరుతో ఒక పార్టీని ఏర్పాటు చేశాడు. గతంలో ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించిన అతడు.. ఇటీవల మానాడు పేరుతో మధురైలో భారీ సభను నిర్వహించాడు. ఈ సభకు భారీ ఎత్తున జనం వచ్చారు. సోషల్ మీడియా, మీడియాలో టీవీకే బహిరంగ సభ సరికొత్త రికార్డులు నెలకొల్పింది.. రికార్డు స్థాయిలో విజయ్ ప్రసంగాన్ని నెటిజన్లు వీక్షించారు. మధురై లో నిర్వహించిన మానాడు సభలో విజయ్ చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో అనేక వివాదాలకు కారణమయ్యాయి. అధికార డిఎంకె, అన్నా డీఎంకే, బిజెపి నాయకులు విజయ్ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ చేసిన వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు కూడా విజయ్ ని విమర్శిస్తున్నారు. ఏమాత్రం అనుభవం లేకుండా అడ్డగోలుగా అలాంటి వ్యాఖ్యలు ఎలా చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగానే విజయ్ పై తమిళనాడులో కేసు నమోదు అయింది. మధురై లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్న క్రమంలో.. విజయ్ అభిమానులకు అభివాదం చేస్తుండగా.. కొంతమంది విజయ్ వద్దకు వచ్చారు. బౌన్సర్లు వారిపై దాడి చేసి కిందికి తోసి వేశారు. అందులో ఒక అభిమాని కిందపడ్డాడు. అతడికి గాయాలయ్యాయి. ఈ క్రమంలో శరత్ కుమార్ అనే అభిమాని పోలీస్ స్టేషన్లో టీవీకే అధినేతకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు అయింది. బౌన్సర్లపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇటీవల కేంద్రం ఒక చట్టం తీసుకొచ్చింది. కేసులు ఉన్నవాళ్లు పదవుల్లో కొనసాగే అవకాశం లేదని ఆ చట్టం ఉద్దేశం. దీనిని కేంద్ర హోం శాఖ మంత్రి ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. దీనిపై విపక్ష నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇలాంటి చట్టం వచ్చిన నేపథ్యంలో విజయ్ పై కేసు నమోదు కావడం సంచలనం కలిగిస్తోంది. ఒకవేళ ఇటువంటి కేసులు ఇలా నమోదు అవుతూ ఉంటే విజయ్ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంలో పడుతుందని విశ్లేషకులు అంటున్నారు. మరి కొందరేమో ఇలాంటి కేసులు ఆయన రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేయలేవని.. ఇవన్నీ సర్వ సాధారణమని పేర్కొం టున్నారు. ఏది ఏమైనప్పటికీ విజయ్ మీద కేసు నమోదు కావడం పట్ల ఆయన అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నా రు. ఇదంతా కుట్ర అని చెబుతున్నారు. వీటన్నింటిని విజయ్ ఛేదించుకొని బయటపడతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

చైనా పర్యటనకు ప్రధాని మోదీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల చివర్లో చైనా పర్యటనకు వెళ్లనున్న విషయం తెలిసిందే. 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్ లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ పర్యటన సందర్భంగా తొలిరోజు అంటే ఆగస్టు 31న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోదీ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ఏడేళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్‌-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ తర్వాత నిరుడు అక్టోబర్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యాక ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ జరిగింది. నేరుగా విమాన సర్వీసులు, కైలాస్ మానసరోవర్ యాత్రను పునరుద్ధరించేందుకు ఈ సంవత్సరం జూన్‌లో ఇరు దేశాలు అంగీకరించాయి. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా మధ్య, పశ్చిమ, దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలకు చెందిన దాదాపు 20 మందికిపైగా ప్రపంచ నాయకులకు ఈ ఎస్‌సీఓ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. సదస్సు సందర్భంగా మోదీతోపాటు రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రెడ్‌కార్పెట్ వేసి స్వయంగా ఆహ్వానించనున్నారట. ఇక చైనా పర్యటనకు ముందు ప్రధాని మోదీ జపాన్ వెళ్లనున్నారు. ఈ నెల 30న జపాన్‌లో పర్యటించిన అనంతరం రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని చైనా వెళ్తారు.

ఆన్‌లైన్ గేమింగ్ చట్టానికి 30న తొలి పరీక్ష!

బెంగళూరు: దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తూ తెచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ %డ% రెగ్యులేషన్ చట్టం 2025పై ప్రముఖ ఆన్‌లైన్ గేమింగ్ సంస్థ %ూా%23 కోర్టుకెక్కింది. అత్యవసర విచారించాలన్న సీనియర్ అడ్వకేట్లు ఆర్యామా సుందరం, ధ్యాన్ చిన్నప్పల విజ్ఞప్తిని కర్ణాటక హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆగష్టు 30న ఈ పిటిషన్‌ను విచారించనుంది. ఈ చట్టం ప్రకారం, నైపుణ్యమా.. అదృష్టమా అనే తేడాల్లేకుండా డబ్బుతో ఆడే అన్ని రకాల ఆన్‌లైన్ గేమ్స్‌ను కేంద్రం నిషేధించింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చివరిరోజే ఈ కీలక బిల్లుకు క్లియరెన్స్ లభించగా.. ఆమరుసటిరోజే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బిల్లుకు ఆమోద ముద్ర వేయడంతో చట్టంగా మారింది. మరోవైపు ఈ చట్టం కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్, ఈ-గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్ ప్రతినిధులు మొదటి నుంచి మొత్తుకుంటున్నారు. గేమింగ్‌పై నిషేధం విధించేకంటే.. నియంత్రణ చేయాలని సూచిస్తూ లేఖ రాసినా కేంద్రం పట్టించుకోలేదు. జాతీయ భద్రతకు, ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఉందంటూ నిషేధ చట్టాన్ని హడావిడిగానే అమల్లోకి తెచ్చింది. అయితే.. ఈ చట్టం నైపుణ్య ఆధారిత ఆన్‌లైన్ గేమ్స్‌ను కూడా నేరంగా పరిగణించడం ద్వారా బహుళ కంపెనీలు ఒక్కరాత్రిలో మూతపడే ప్రమాదం ఉందని 23 అంటోంది. ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ ఆ పిటిషన్ సారాంశాన్ని ఉటంకిస్తూ.. ఈ చట్టం (రాష్ట్ర పితృత్వ ధోరణి) ఉత్పత్తిగా పేర్కొంది. నైపుణ్య గేమ్స్‌కు వర్తింపజేస్తున్న తరుణంలో రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలని 23 కోర్టును కోరింది. మరోవైపు ఈ పిటిషన్‌పై స్పందించేందుకు కేంద్ర వర్గాలు నిరాకరించాయి. దేశంలో ఆన్‌లైన్ గేమింగ్ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో.. ఈ చట్టం బ్రేకులు వేసింది. సుమారు 70 మిలియన్లకు పైగా రిజిస్టర్డ్ ప్లేయర్లతో ఉన్న %ూా%23 కంపెనీ చట్టాన్ని సవాల్‌చేస్తూ కోర్టుకు ఎక్కింది. అయితే.. ఈ కేసు ఫలితం భారత ఆన్‌లైన్ గేమింగ్ రంగ భవిష్యత్తును ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు.

ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్-2025 ముఖ్యాంశాలు:

'ఆన్‌లైన్ గేమింగ్' చట్టం ప్రకారం డబ్బుతో ఆడించే అన్ని అన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను పూర్తిగా నిషేధించినట్టయింది.

డబ్బుతో ఆడే గేమ్స్ నడపడం, ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం కాగ్నిజబుల్, బెయిల్ లేని నేరాలుగా పరిగణించబడతాయి. నేరస్తులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.1 కోటి వరకు జరిమానా విధించే చాన్స్ ఉంది. నేరాలు రిపీట్ అయితే రూ.2 కోటి వరకు జరిమానా, కనీస శిక్ష విధిస్తారు. ప్రకటనలకు ప్రచారం చేసినా రెండేళ్ల జైలు, రూ.50 లక్షల వరకూ జరిమానా ఉంటుంది. బ్యాంకులు, పేమెంట్ గేట్‌వేలు వంటి ఆర్థిక సంస్థలు నిషేధిత గేమ్స్‌కు సంబంధించిన లావాదేవీలను ప్రాసెస్ చేయడం నిషేధం. జాతీయ నియంత్రణ సంస్థ ఏర్పాటు చేసి గేమ్స్‌ను నమోదు చేసి, పర్యవేక్షణ చేయనుంది కేంద్ర ఐటీ శాఖ. అయితే.. డబ్బు ప్రమేయం లేని ఈ-స్పోర్ట్స్‌కు మాత్రమే చట్టబద్ధత ఉంటుంది. మానసికోల్లాసం, నైపుణ్యాభివృద్ధి కోసం సోషల్, ఎడ్యుకేషన్ గేమ్స్‌ను ఆడుకోవచ్చు.

నేపాల్ బిర్‌గుంజ్‌లో కలరా వ్యాప్తి.. ముగ్గురు మృతి, ఆస్పత్రిలో 300 మంది

కాఠ్మాండు: నేపాల్‌లోని పార్సా జిల్లాలో కలరా వ్యాధి వ్యాపిస్తున్నది. వారం నుంచి ఆ కేసులు ఎక్కువయ్యాయి. ఇప్పటి వరకు ముగ్గురు మృతిచెందారు. సుమారు 300 మంది అతిసారంతో అస్పత్రి పాలయ్యారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నది. శుక్రవారం నుంచి బిర్‌కుంజ్ మెట్రోపాలిటన్ సిటీ ఆస్పత్రిలో డయేరియా వ్యాధి లక్షణాలతో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ర్యాపిడ్ టెస్టుల ద్వారా కలరా వ్యాపిస్తున్నట్లు గుర్తించారు. యాంటీజెన్ పరీక్షలో విబ్రియో కలరా 01 పాజిటివ్‌గా వస్తున్నారు. కాఠ్మాండులోని సెంట్రల్ ల్యాబ్ కూడా ఈ వ్యాధిని ధ్రువీకరించింది. కలరాకు చెందిన సీరో టైప్ బ్యాక్టీరియా వల్ల బంగ్లాదేశ్‌లోనూ తీవ్ర స్థాయి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నట్లు బిర్‌గుంజ్ ఆస్పత్రి డాక్టర్లు అంచనా వేశారు. బిర్‌గుంజ్‌లోని కొన్ని వార్డుల్లో కేసులు అధికంగా ఉన్నాయి. కొందరు కిడ్నీ సంబంధిత వ్యాధికి గురవుతున్నట్లు తెలుస్తోంది. కలరా వ్యాధి వల్ల వాంతులు, విరోచనాలు వస్తుంటాయి. దీని వల్ల డిహైడ్రేషన్ అవుతుంది. ఒకవేళ తక్షణమే చికిత్స చేయకుంటే, దాని వల్ల ప్రాణానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉంటుంది. 2009లో చివరిసారి నేపాల్‌లోని జాజర్‌కోట్‌లో కలరా మహమ్మారి సోకింది. అప్పట్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత మళ్లీ 16 ఏళ్లకు కలరా వ్యాపిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

50 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్..



సిమ్లా: భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడడం వల్ల హిమాచల్ ప్రదేశ్‌లో పరిస్థితి దారుణంగా ఉన్నది. ఇక చండీఘడ్ .. కులు రహదారి పూర్తిగా వాహనాలతో స్తంభించిపోయింది. సుమారు 50 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామైంది. వేల సంఖ్యలో వాహనాలు రోడ్డుపై ఉండిపోయాయి. కీలకమైన నిత్యావసరాలు తీసుకెళ్తున్న ట్రక్కులు చాలా రోజుల నుంచి కదలడం లేదు. దీంతో ఢిల్లీ, ఎన్సీఆర ప్రాంతానికి సరఫరా దెబ్బతిన్నది. చండీఘడ్-మనాలీ హైవేపై పలు ప్రాంతాల్లో రోడ్డు బ్లాక్ అయ్యింది. మండీ, కులు పాయింట్ల వద్ద వాహనాలు ఆగిపోయాయి. చిన్న వాహనాలకు క్లియరెన్స్ దక్కినా.. భారీ ట్రక్కులకు మాత్రం ఇంకా క్లియరెన్స్ లభించడం లేదు. దీంతో పండ్లు, కూరగాయలు, ఇతర కీలక వస్తువుల తరలింపు కష్టసాధ్యమవుతోంది. తీవ్ర వర్షాల వల్ల నష్టం కూడా తీవ్రంగా ఉన్నట్లు ట్రక్కు డ్రైవర్లు చెబుతున్నారు. యాపిల్ పండ్లు, టమోటాలు, కూరగాయలతో కూడిన ట్రక్కులు నిలిచిపోవడంతో అవన్నీ కుళ్లిపోతున్నాయి. ప్రతి ట్రక్కులో సుమారు 5 లక్షల మేర సరుకు ఉన్నట్లు భావిస్తున్నారు. అయితే కనీసం 50 కోట్లు ఖరీదు చేసే యాపిల్ పండ్లు ఆ వాహనాల్లోనే మురిగిపోతున్నట్లు డ్రైవర్లు చెబుతున్నారు. కూరగాయల మండీల వద్ద ట్రక్కులు జామ్ కావడంతో యాపిల్స్ అన్నీ కళ్లిపోతున్నట్లు ఓ డ్రైవర్ తెలిపాడు. మరో వైపు బియానస్ నది ఉగ్రంగా ప్రవహిస్తున్న కారణంగా అనేక ప్రాంతాల్లో రోడ్లు తెగుతున్నాయి. రామ్‌శిల వద్ద ఇండ్లు డ్యామేజ్ అయ్యాయని, చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని స్థానికులు కోరారు.

వినాయక చవితి రోజు.. మంత్రిని పరిగెత్తించి కొట్టిన గ్రామస్థులు

పాట్నా: వారం రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. సాధారణంగా ఇటువంటి విషాద ఘటనల తర్వాత జిల్లా స్థాయి నేతలు, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చే ప్రయత్నం చేస్తారు. కానీ తాజాగా జరిగిన ఘటన అందుకు భిన్నంగా ఉంది. ప్రమాదం జరిగిన ఐదు రోజుల తర్వాత నిన్న వినాయక చవితి రోజు బాధితులను పరామర్శించేందుకు రాష్ట్ర మంత్రి వచ్చారు. ఈ ఆలస్యంపై గ్రామస్థుల ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి వచ్చిన కొన్ని నిమిషాల తర్వాత ఆయనను కిలోమీటర్ దూరానికి పైగా వెంబడించి దాడి చేశారు. ఈ ఘటన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గత శనివారం (ఆగస్టు 23న) బీహార్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఉదయం 6:45 గంటల సమయంలో షాజహాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డానియావాన్ - హిల్సా రహదారిపై ఎదురెదురుగా లారీ- ఆటో ఢీకొన్నాయి. గంగానదిలో పుణ్యస్నానం కోసం ఫతుహాకు వెళుతున్న ఆటోని ప్రయాణికుల్లో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. బాధితులు నలందా జిల్లా జోగిపూర్ మలవాన్ గ్రామస్థులని పోలీసులు నిర్ధారించారు. అయితే,ఈ ప్రమాదంలో బాధిత కుటుంబాల్ని ఓదార్చేందుకు స్థానిక ఎమ్మెల్యేతో కలిసి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రవణ్ కుమార్ బుధవారం గ్రామానికి వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి వచ్చిన కొన్ని నిమిషాల తర్వాత గ్రామస్తులు వారి వాహనాన్ని చుట్టుముట్టారు. కిలోమీటర్ దూరం మంత్రి కాన్వాయ్‌ని వెంబడించారు. బాధితులు మరణించింది ఎప్పుడు? మంత్రి పరామర్శకు వచ్చేది ఎప్పుడు? ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంత్రిపై దాడికి తెగబడ్డారు. పోలీసుల సహాయంతో గ్రామస్థుల నుంచి మంత్రి,ఎమ్మెల్యే తప్పించుకున్నారు. ఈ సంఘటనలో మంత్రి సహాయకుడు గాయపడ్డాడు. ఆయనను హిల్సా సబ్-డివిజనల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. రాజకీయ నాయకులు బాధితుల కుటుంబాల్ని ఓదార్చే ప్రయత్నం చేయలేదని, ఎలాంటి పరిహారం ఇవ్వలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వాణిజ్యం ఇప్పుడో ఆయుధం

భారత్‌పై అమెరికా విధించిన అదనపు టారిఫ్‌లు కేవలం ట్రేడ్ టూల్ మాత్రమే కాదని రిజర్వ్ బ్యాంక్ ఇండియా మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. రాజకీయ, ఆర్థిక శక్తిగా ఎదిగేందుకే ట్రంప్ ఈ సుంకాల భారం మోపుతున్నారని అభిప్రాయపడ్డారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన టారిఫ్‌ల అంశంపై స్పందించారు. "టారిఫ్‌ల భారం భారత్‌కు ఓ మేలుకొలుపు లాంటిది. ఏ దేశంపైనా విస్తృతంగా ఆధారపడకూడదు. యూఎస్‌తో వాణిజ్యం కొనసాగిస్తూనే ఐరోపా, ఆఫ్రికా వంటి దేశాలపైనా దృష్టి సారించాలి. ఈ రోజుల్లో వాణిజ్యం, పెట్టబడులు, ఆర్థిక అవసరాలు యుద్ధానికి ఆయుధాలుగా మారుతున్నాయి. వీటిపట్ల న్యూదిల్లీ జాగ్రత్తగా వ్యవహరించాలి. వృద్ధికి ఊతమిచ్చే, యువతకు ఉపాధి కల్పించే సంస్కరణలను తీసుకురావాలి" అని సూచించారు. ట్రంప్ టారిఫ్‌లు విధించేందుకు అనేక కారణాలు ఉన్నాయని రాజన్ అన్నారు. "కరెంటు ఖాతా లోటు, ద్రవ్య లోటు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని అమెరికాను ఇతర దేశాలు వాడుకుంటున్నాయని ట్రంప్ భావిస్తున్నారు. కానీ, చౌక ధరకు వస్తువులను దిగుమతి చేసుకుంటున్నందుకు అమెరికా వినియోగదారులే ప్రయోజనం పొందుతున్నారన్న విషయాన్ని మర్చిపోయారేమో. ఇక, ఈ సుంకాలను ఆయన ఇతర దేశాలపై పన్నులుగా పరిగణిస్తున్నారు. తద్వారా అమెరికాకు ఆదాయం సమకూరుతుందని ఆలోచిస్తున్నారు. అయితే, దీని వల్ల సొంత ప్రజలకే నష్టం జరుగుతుందన్న విషయాన్ని గుర్తించట్లేదు. సైనిక శక్తిని ఉపయోగించలేని సందర్భాల్లో టారిఫ్‌లను తమ బలప్రయోగం కోసం ట్రంప్ వినియోగించుకుంటున్నారు" అని రాజన్ పేర్కొన్నారు.

వానలతో అతలాకుతలం

-మొదటిపేజీ తరువాయి

ప్రదేశ్ రాష్ట్రాలలో విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. జమ్మూ నగరంలో గడచిన 12 గంటల్లో ఏకంగా 30 సెంటీమీటర్ల కు మించిన వర్షపాతం నమోదయింది. రోడ్లపై నీరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. పాఠశాలలు, కళాశాలకు సెలవు ప్రకటించారు. మరోవైపు పంజాబ్ రాష్ట్రంలోనూ విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. వరదలు కూడా ముంచెత్తుతున్నాయి. వరద వల్ల రోడ్లు నామరూపాలు కోల్పోయాయి. భవనాలు చూస్తుండగానే నేలకూలిపోయాయి. పంట పొలాలు ఇసుక మేటలు వేశాయి.హిమాలయ పర్వతాలకు దగ్గరగా ఉన్న రాష్ట్రాలలో ఈ ఏడాది విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. మండు వేసవిలోనే ఈ ప్రాంతంలో వర్షాలు కురిశాయి. ఇప్పుడు కూడా అదే స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. కాకపోతే గడిచిన వాన కాలంలో ఈ స్థాయిలో వర్షాలు కురవలేదు. ఈసారి మాత్రం విపరీతమైన వర్షాలు కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఈ వర్షాల వల్ల వందల కోట్లలో నష్టం వాటిల్లు ఉంటుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. మరి కొద్ది రోజులపాటు ఈ రాష్ట్రాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది. వరద నీటి వల్ల ఈ ప్రాంతంలోని నదులు ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. ఈ ప్రాంతంలో దట్టమైన మేఘాలు ఆవరించి ఉండటం వల్ల క్లౌడ్ బరస్ట్ ఏర్పడుతోందని.. గతంలో ఎన్నడు కూడా ఇలాంటి పరిస్థితి ఎదుర్కోలేదని నిపుణులు చెబుతున్నారు. ఈ స్థాయిలో వర్షాలు కురుస్తుంటే మనుషులు బతకడం కష్టమేనని సోషల్ మీడియాలో నెటిజన్లు పేర్కొంటున్నారు.డు పట్టణాలలో 30 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయింది. ఫలితంగా ఈ పట్టణాల పరిధిలో గ్రామాలన్నీ జలమయమయ్యాయి. కామారెడ్డి పట్టణ పరిధిలోని బొగ్గుగుడిశా గ్రామం నోట మునిగింది. ఈ గ్రామంలో 9 మంది వాగులో చిక్కుకుపోవడంతో.. రెస్క్యూ బృందాలు వెంటనే స్పందించాయి. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. సుమారు గంటపాటు జరిగిన ఈ ఆపరేషన్లో దాదాపు 20 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఆ తర్వాత ఆ 9 మందిని అత్యంత సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. జల ప్రవాహం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో వాగులో చిక్కుకుపోయిన తొమ్మిది మంది ఆర్తనాదాలు చేశారు.

రికార్డు స్థాయిలో వర్షం..

మేఘ విస్ఫోటనం వల్ల కామారెడ్డి, మెదక్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదయింది. మెదక్లోని చుట్టుపక్కల గ్రామాలు మొత్తం జలమయమయ్యాయి. కామారెడ్డిలో రైల్వే ట్రాక్ కింది నుంచి వరద నీరు ప్రవహించడంతో.. ట్రాక్ గాలిలో వేలాడుతోంది. దీంతో నిజామాబాద్, కామారెడ్డి మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. పలు రైళ్ల రాకపోకలను దక్షిణ మధ్య రైల్వే నిలిపివేసింది. వేరే మార్గం మీదుగా రైళ్లను నడుపుతోంది.. కామారెడ్డిలో కనివిని ఎరుగని స్థాయిలో వర్షాలు కురవడంతో జనజీవనం పూర్తిగా స్తంభించింది.. పంటచేలన్నీ ఇసుక మేటలు వేశాయి. చేతికొచ్చిన పత్తి నాశనమైంది. పసుపు తోటలు నేలమట్టమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. రోడ్లన్నీ కొట్టుకుపోయాయి.

చెరువు కట్టలకు గండ్లు

విపరీతమైన వర్షం వల్ల కామారెడ్డి, మెదక్ పట్టణాలలో చెరువులు అలుగులు పోస్తున్నాయి. పలు ప్రాంతాలలో చెరువు కట్టలకు గండ్లు పడ్డాయి. దీంతో చెరువులో నీరు మొత్తం పంట పొలాలను ముంచింది. ఇసుక మేటలు వేయడంతో పంట పొలాలు దేనికీ పనికిరాకుండా పోయాయి. అయితే ఈ స్థాయిలో ఈ పట్టణాలలో వర్షపాతం నమోదు కావడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారి అని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. కామారెడ్డి, మెదక్ లో నీట మునిగిన ప్రాంతాలలో కలెక్టర్, ఎస్పీలు పర్యటిస్తున్నారు. సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. కేంద్ర రెస్క్యూ బృందాలతో సమన్వయం చేసుకుంటూ నీటమునిగిన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేర్చుతున్నారు. ఇప్పటివరకు ప్రాణ నష్టం చోటు చేసుకోకపోయినప్పటికీ.. ఆస్తి నష్టం మాత్రం భారీగా జరిగిందని అధికారులు చెబుతున్నారు. ఈ నష్టం వందల కోట్లల్లో ఉంటుందని వారు వివరిస్తున్నారు.

అసెంబ్లీలో కాళేశ్వరం ఫైట్

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రారంభ తేదీ ఖరారైంది. ఈ నెల 30 నుంచి.. అసెంబ్లీ తాజా సెషన్ మొదలవబోతోంది. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు.. కాళేశ్వరం కమిషన్ నివేదిక మీద కూడా ఈసారి చర్చించబోతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఈపాటికే రాష్ట్ర ప్రభుత్వానికి అందింది. దాని మీద కేబినెట్లో డిస్కషన్ జరిగింది. అసెంబ్లీలో చర్చకు పెట్టాలని ఆ సందర్భంగానే డిసైడ్ అయ్యారు ప్రభుత్వ పెద్దలు. రాష్ట్రంలో ఓ వైపు స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి మొదలైంది. ఈ పరిస్థితు?లలో? అసెంబ్లీ సమావేశాలు పెడతారా..? లేదా..? అనే మీమాంస ఉండేది. కానీ? 29న కేబినెట్ మీటింగ్, 30నుంచి అసెంబ్లీని సమావేశ పరచాలని డిసైడ్ అయ్యింది రేవంత్ సర్కార్. కాళేశ్వరం కమిషన్..మొత్తం 665 పేజీల నివేదిక ఇచ్చింది. దాన్నే సభలో ప్రవేశ పెట్టాలనుకుంటోందట ప్రభుత్వం. కాళేశ్వరం కమిషన్ నివేదిక పూర్తి డాక్యుమెంట్ను సభ్యులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. సభలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు ప్రతులు ఇచ్చి? అందరి అభిప్రాయాలు సేకరించాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో అధికార పార్టీతో పాటు మిత్రపక్షం సీపీఐ, విపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఉన్నాయి. ఈ క్రమంలోనే? కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదిక పై తదుపరి చర్యల కోసం అన్ని పార్టీల అభిప్రాయాలు సేకరించాలని నిర్ణయించుకున్నారట సీఎం రేవంత్‌రెడ్డి. అన్ని పార్టీల అభిప్రాయాలకు అనుగుణంగా విచారణకు ఆదేశించాలని భావిస్తోందట ప్రభుత్వం. కాంగ్రెస్, సీపీఐ, ఎంఐఎం పార్టీలు కమిషన్ నివేదిక ప్రకారం పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. బీజేపీ మాత్రం.. సీబీఐ దర్యాప్తునకు డిమాండ్ చేస్తోంది. అటు బీఆర్ఎస్ మాత్రం?ఇప్పటికే కమిషన్ నివేదికపై హైకోర్టు మెట్లెక్కింది.రిపోర్ట్ పేరుతో ఈ ప్రభుత్వం కేసీఆర్ ఇమేజ్ ను దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తున్నారు గులాబీ నాయకులు. అసలా నివేదికను రద్దు చేయాలంటూ కోర్టుకు వెళ్ళారు. కానీ? కోర్ట్‌లో ఃఖీ కి చుక్కెదురైంది. నివేదికపై సభలో చర్చిస్తామని ప్రభుత్వం కోర్ట్‌కు చెప్పినట్టుగానే.. 30 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరుగుతుందని అంటున్నారు. అటు బీఆర్ఎస్ కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టే నివేదికపై సీరియస్ గానే చర్చించాలనుకుంటున్నట్టు సమాచారం. అదే స్థాయిలో సీఎం రేవంత్, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కూడా ప్రిపేర్ అవుతున్నారట. ఐతే.. బీఆర్ఎస్ నుంచి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు వస్తారా..? లేదంటే యధావిధిగా?హరీష్‌రావు, కేటీఆర్‌తోనే బండి లాగించేస్తారా అన్న విషయంలో మాత్రం ఆ పార్టీ వైపు నుంచి ఇంకా క్లారిటీ రాలేదు. ఇప్పటి వరకు కేసీఆర్ సభకు పూర్తిస్థాయిలో వచ్చింది లేదు. దీంతో కాళేశ్వరంపై చర్చకు అయినా వస్తారా..? లేదా అన్నది చూడాలంటున్నారు పరిశీలకులు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చించాక రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? ఇక్కడి స్థాయిలోనే విచారిస్తారా? లేక కేంద్ర దర్యాప్తు సంస్థల దాకా వెళ్తారా అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

ఔటర్ రింగ్‌రోడ్డుపై భారీ సోలార్ ప్రాజెక్టు

హైదరాబాద్ : హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డును సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చేందుకు సర్కార్ సిద్ధమవుతోంది. 158 కిలోమీటర్ల మేర సోలార్ పలకలు ఏర్పాటు చేసి 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థలం ఆదా అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం హెచ్‌జీసీఎల్ కన్సల్టెంట్‌లను నియమించనుంది.హైదరాబాద్ మహానగరం చుట్టూ ఉన్న 158 కిలోమీటర్ల ఔటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్) ద్వారా కరెంట్ ఉత్పత్తి చేయాలని తెలంగాణ ప్రణాళికలు రచిస్తోంది. ఓఆర్ఆర్‌ను సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చేందుకు హెచ్ఎండీఏ రెడీ అయింది. ఈ మేరకు కార్యాచరణ రూపొందించడానికి హైదరాబాద్ గ్రోత్ కారిడార్ సంస్థ (హెచ్‌జీసీఎల్) కన్సల్టెంట్‌లను నియమించనుంది. ఈ నెల 28 టెండర్లకు చివరి తేదీగా ప్రకటించారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే.. ఇది దేశంలోనే ఒక వినూత్నమైన, పర్యావరణ అనుకూల ప్రాజెక్టుగా నిలుస్తుంది.ప్రస్తుతం ఔటర్ రింగ్‌రోడ్డుపై నానక్‌రాంగూడ నుంచి టీఎస్‌పీఏ, నార్సింగి నుంచి కొల్లూరు వరకు 19.2 కిలోమీటర్ల మేర సోలార్ రూఫ్‌టాప్‌తో సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేశారు. దీనికి రూ.100 కోట్ల వరకు ఖర్చు చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 16 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకోగా.. ప్రస్తుతం 13 మెగావాట్ల వరకు ఉత్పత్తి అవుతోంది. ఈ విద్యుత్తును ఓఆర్ఆర్‌పై ఉన్న ఎల్ఈడీ లైట్లు, ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు.తాజా ప్రణాళికల ప్రకారం.. ఓఆర్ఆర్ మొత్తం చుట్టూ సోలార్ పలకలను ఏర్పాటు చేయడం ద్వారా దాదాపు 100 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికోసం రింగ్‌రోడ్డు మధ్యలో ఉన్న సెంటర్ మీడియన్లు, రెండు వైపులా ఉన్న సర్వీస్ రోడ్ల వెంట సోలార్ పలకలను ఏర్పాటు చేయనున్నారు. 100 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి సుమారు రూ.500 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా.ఈ ప్రాజెక్టు వలన కేవలం ఆర్థిక ప్రయోజనాలు మాత్రమే కాకుండా.. పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయి. అలాగే, రోడ్ల మధ్యలో, సర్వీస్ రోడ్ల వెంట సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయడం వల్ల స్థలం కూడా ఆదా అవుతుంది. హెచ్‌జీసీఎల్ ఈ ప్రాజెక్టును వేగవంతం చేసి, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని చూస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ (వివరాల ప్రాజెక్టు నివేదిక)ను తయారు చేయడానికి కన్సల్టెంట్‌లను నియమిస్తున్నారు.

మూసీ మాస్టర్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

ప్రణాళికలను సీఎంకు అధికారులు వివరించారు. వీలైనంత త్వరగా డీపీఆర్ సిద్ధం చేసి పనులు మొదలు పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు.

ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టండి

హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా రూపకల్పనలో అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నాయకులతో ఇవాళ నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడిన కేటీఆర్, ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురుద్దేశంతో బీఆర్ఎస్ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఓటర్ జాబితాలో పేరు లేని వారు తమ అభ్యంతరాలను చెప్పుకోవడానికి తక్కువ గడువు విధించడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తుందన్నారు కేటీఆర్. ఎమ్మెల్సీలు డాక్టర్ దాసోజు శ్రవణ్, ఎల్ రమణతో పాటు బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ భరత్ కుమార్‌లతో కేటీఆర్ కమిటీ ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా ముసాయిదాలో ఏమన్న అవకతవకలు, అక్రమాలు జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులు ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ రోజు నుంచే గ్రామస్థాయిలో ఓటర్ల జాబితా తయారీ ప్రారంభమవుతుందని, ఈనెల 29న జిల్లాస్థాయిలో, 30వ తేదీ నుంచి మండల స్థాయిలో ఎన్నికల సంఘం అధికారులతో రాజకీయ పార్టీల సమావేశాలు జరుగుతాయని ఆయన వివరించారు. ఈ సమావేశాలకు పార్టీ జిల్లా స్థాయి నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు లేదా పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేశారు. ఈ సమావేశాల అనంతరం అధికారుల నుంచి ముసాయిదా ఓటర్ల జాబితాను వెంటనే సేకరించి, దాన్ని గ్రామశాఖ నాయకులకు పంపాలని సూచించారు. ఓట్లు ఉన్నాయో లేదో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఓట్లు గల్లంతైనట్లు తేలితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆగస్టు 31వ తేదీలోగా సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో అధికారికంగా అభ్యంతరాలను నమోదు చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను మీడియా సమావేశాల ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని, సెప్టెంబర్ 2న ప్రచురించే తుది జాబితాలో అందరి ఓట్లు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు.

ఓట్ చోరీ...
సీట్ చోరీ...

వ్యవహరించిన తీరు హాట్ టాపిక్ అయ్యింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ చేపట్టిన కాంగ్రెస్ జనహిత యాత్ర చొప్పదండిలో జరిగింది. యాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చిందని పార్టీ నేతలు కూడా ఖుషీగా ఉన్నారు. అంతా సాఫీగా సాగిందని హస్తం పార్టీ రాష్ట్ర నేతలు సంబరపడుతున్న టైంలో.. జీవన్‌రెడ్డి ఎపిసోడ్‌తో అంతా రివర్స్ అయినట్టు ఫీలవుతున్నారట. టూర్ ప్రోగ్రామ్‌లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నేతలు తాజా స్థితిగతులు ప్రతిపక్షాల పరిస్థితిని చెప్పగా.. జగిత్యాల నేతలు మాత్రం ఆత్మస్తుతి–పరనింద అన్నట్టుగా జీవన్‌రెడ్డిని పొగుడుతూ? మిగతా వాళ్ళను విమర్శిస్తూ మాట్లాడారు. వారిని సముదాయించి సమావేశాన్ని ముగించి బయటకు వెళుతున్న టైంలో.. జీవన్‌రెడ్డి సహా జగిత్యాల కార్యకర్తలు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను రౌండప్ చేసి.. తమకు అన్యాయం జరిగిందని నిలదీశారట. అక్కడితో ఆగకుండా.. మీరు ఓట్ చోరీ గురించి మాట్లాడుతున్నారు, జగిత్యాలలో అసలు సీట్ చోరీ జరిగిందనే మాటేంటని నిలదీయడంతో పీసీసీ అధ్యక్షుడు షాకైనట్టు సమాచారం.పక్కనే ఉన్న జీవన్‌రెడ్డి కూడా కార్యకర్తలను వారించాల్సిందిబోయి.. వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారట. జెండాలు మోసిన మేము అన్యాయం అవుతున్నామని అనడంతో మరింత రెచ్చిపోయారు కార్యకర్తలు.. ఈలోగా ఇతర నేతలు కలగజేసుకున్నా?అప్పటికే జరగాల్సింది జరిగిపోయింది? జీవన్‌రెడ్డి అనుచరుల సీట్ చోరీ వ్యాఖ్యలు ప్రతిపక్షానికి ఆయుధంగా మారాయి. మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని టార్గెట్ చేసిన మహేష్ గౌడ్‌కు సొంత పార్టీ నేతల వల్ల సెల్ఫ్ గోల్ చేసుకున్నట్టయిందట. అటు బండి కూడా అదే కామెంట్‌ను బేస్ చేసుకుని పీసీసీ అధ్యక్షుడి మీద అటాక్ చేశారు. దీంతో తమ యాత్ర బాగా జరిగిందన్న సంతోషం లేకుండా చేశఆరంటూ.. జీవన్‌రెడ్డి మీద రగిలిపోతున్నారట రాష్ట్ర కాంగ్రెస్ నేతలు. అయితే జీవన్‌రెడ్డికి ఇలా సొంత పార్టీని ఇరుకున పెట్టడం కొత్తేమీ కాదు.. ఓ రెండు నెలలు మౌనంగా ఉండటం.. ఉన్నట్టుండి? ఒక్కసారిగా ఏదో బాంబు పేల్చడం కామన్‌గా మారిందట పెద్దాయనకు. ఈ మధ్య వీలుచిక్కిన ప్రతీసారీ తన అసంతృప్తిని వెళ్లగక్కుతూ.. నా ఉనికిని గుర్తించండి అన్నట్టుగా అధిష్టానానికి సంకేతాలు ఇస్తున్నారట.సూపర్ సీనియర్ నేతగా పేరున్న జీవన్‌రెడ్డే ఇప్పుడు పార్టీకి తట్టుకోలేని తలనొప్పిగా మారారని చెవులు కొరుక్కుంటున్నారట పార్టీ నాయకులు. అసలే పెద్దమనిషి అప్పట్లో ఎమ్మెల్సీ కాబట్టి పార్టీ నేతలు కూడా మొదట్లో సీరియస్‌గా తీసుకుని పెద్దలు జీవన్‌రెడ్డి గారు అంటూ బుజ్జగింపుల పర్వం స్టార్ట్ చేసి ఆయనకు ఏదో ఒక ప్రామిస్ చేసి కూల్ చేసేవారు. రాను రాను అదే అలవాటుగా మారిపోవడంతో.. కాంగ్రెస్ ముఖ్యులు కూడా లైట్ తీసుకుంటున్నట్టు సమాచారం. దీంతో బహిరంగంగానే ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారన్న చర్చ జరుగుతోంది. అన్ని విషయాల్లోనూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కే ప్రాధాన్యత దక్కుతుండటంతో ఏం చేయాలంటూ.. దీర్ఘాలోచనలో పడ్డారట జీవన్‌రెడ్డి. అలా వచ్చిన ఆలోచనల నుంచే ఇలా రాష్ట్ర నేతలను ఇరుకున పెట్టాలనే ప్రణాళికలు అమలు చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది జగిత్యాలలో.రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఫిరాయింపులపై ఓవైపు హాట్‌హాట్‌గా చర్చ సాగుతున్న తరుణంలో ఈ ఎపిసోడ్ ఎటు దారితీస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అటు లోకల్ బాడీస్ ఎన్నికలకు సిద్ధమవుతున్న క్రమంలో? నియోజకవర్గంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై అప్పర్ హ్యాండ్ సాధించేందుకు కూడా జీవన్‌రెడ్డి కొత్త ప్రణాళికలను సిద్దం చేసుకున్నారట. అందులో భాగంగానే సమావేశంలో దృష్టిని తనవైపు మళ్లించుకునేందుకు కార్యకర్తలను ఇలా ప్రయోగించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. సమావేశానికి ఎమ్మెల్యే సంజయ్ దూరంగా ఉన్న విషయాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకుని ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపేందుకు? ఇటు పార్టీలో తనకు ఫాలోయింగ్ ఉందని చెప్పేందుకు ఈ వేదికను వాడుకున్నట్టు చెప్పుకుంటున్నారు. కానీ.. జీవన్‌రెడ్డి తీరుపై రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్, పీసీసీ చీఫ్ గుర్రుగా ఉన్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయట.. ఆయన జగిత్యాలలో రాజేసిన మంటలు చల్లార్చేందుకు పార్టీ పెద్దలు ఎలా వ్యవహరిస్తారనేది ఆసక్తిగా మారింది.

వైకె లాబరేటరీస్ కి ఎన్ఐపిహెచ్ఎం అరుదైన గౌరవం

"రైతు లాభం – వినియోగదారుని ఆరోగ్యం మా ప్రధాన లక్ష్యం" : ఎల్. వెంకటరమణ రాయుడు

హైదరాబాద్: తెలంగాణ గీతం ఆగస్టు28

పెస్టిసైడ్స్ రహిత వ్యవసాయానికి మార్గం చూపుతున్న వైకె లాబరేటరీస్, తాజాగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ నుండి అరుదైన సర్టిఫికేట్‌ను అందుకుంది. వరి, మినుము, మిరప పంటలను పూర్తిగా జీరో కెమికల్ పెస్టిసైడ్స్ పద్ధతిలో ఉత్పత్తి చేసినందుకు వచ్చిన ఈ గుర్తింపు రైతులకు, సంస్థకు గర్వకారణమైంది. ఈ సందర్భంగా వైకె లాబరేటరీస్ అధినేత ఎల్. వెంకటరమణ రాయుడుతో 'ప్రత్యేక ఇంటర్వ్యూ'

ప్రశ్న: ఎన్ఐపిహెచ్ఎం సర్టిఫికేట్ పొందడం మీకెలా అనిపిస్తోంది?

వెంకటరమణ రాయుడు: ఇది కేవలం మా సంస్థకే కాదు, రైతులందరికీ లభించిన గౌరవం. పెస్టిసైడ్స్ లేకుండా పంటలు పండించడం సాధ్యమని నిరూపించడంలో ఇది ఒక గొప్ప విజయంగా భావిస్తున్నాం. రైతుల విశ్వాసం, వారి కృషి లేకుండా ఇది సాధ్యమయ్యేది కాదు.

ప్రశ్న: వైకె లాబరేటరీస్ ఉత్పత్తుల ప్రత్యేకత ఏమిటి?

వెంకటరమణ రాయుడు: మా ఉత్పత్తులు అన్నీ హెర్బల్ ఎక్స్ట్రాక్ట్స్ ఆధారంగా ఉంటాయి. భూమి సారాన్ని పెంచుతూ, పంటలకు కావలసిన రక్షణను అందిస్తాయి. ముఖ్యంగా వాయుయంత్ర ఆర్గానిక్ గులికలు వరి పంటలో అద్భుత ఫలితాలు ఇస్తున్నాయి. అలాగే ఇంపెల్ క్యూరియల్ స్ప్రే మిరప పంటలో అగ్గి తెగులు, మోయి పురుగుల నియంత్రణకు ఉపయోగపడింది. ఇవన్నీ కెమికల్ రహితంగా, రైతుకు సురక్షితంగా ఉంటాయి.

ప్రశ్న: రైతులలో "ఆర్గానిక్ పంటలకు దిగుబడి రాదు" అన్న అపోహ ఉంది. దానిపై మీరు ఏమంటారు?

వెంకటరమణ రాయుడు: అదే పెద్ద అపోహ. మా ప్రయోగాలు చెబుతున్నాయి %–% ఆర్గానిక్ పద్ధతుల్లో కూడా అధిక దిగుబడులు సాధ్యమే. నిజానికి భూమి ఆరోగ్యం కాపాడబడుతుంది కాబట్టి పంటలు బలంగా పెరుగుతాయి. ఇంకా, పెస్టిసైడ్స్ లేని ఉత్పత్తులు మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్ముడవుతాయి. రైతు లాభం రెట్టింపు అవుతుంది.

ప్రశ్న: ఈ ఉత్పత్తులు ఎక్కడెక్కడ అందుబాటులో ఉన్నాయి?

వెంకటరమణ రాయుడు: ప్రస్తుతం మా ఆర్గానిక్ మందులు దేశంలోని 7%–%8 రాష్ట్రాలలో రైతులకు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 16 రకాల ఉత్పత్తులు మార్కెట్లోకి తీసుకువచ్చాం. వీటిని ఉపయోగించి రైతులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. భవిష్యత్తులో అన్ని రాష్ట్రాలకు విస్తరించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నాం.

ప్రశ్న: ఈ గుర్తింపు అంతర్జాతీయ స్థాయిలో ఏవైనా మార్పులు తీసుకురాగలదా?

వెంకటరమణ రాయుడు: ఖచ్చితంగా. మేము సూచించిన పద్ధతిలో పండించిన మిరప పంటలను అమెరికా, మెక్సికో దేశాలు కూడా పరిశీలించాయి. అక్కడ కూడా అవి జీరో పెస్టిసైడ్ ఫ్రీ ఉత్పత్తులుగా ఆమోదించబడ్డాయి. ఇది భారతీయ రైతులకు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు కల్పిస్తుంది. రైతు లాభం ఇక్కడితో ఆగిపోదు %–% ప్రపంచానికి చేరుతుంది.

ప్రశ్న: భవిష్యత్తు లక్ష్యాలు ఏమిటి?

వెంకటరమణ రాయుడు: మా ప్రధాన లక్ష్యం %–% రైతుకు లాభం, వినియోగదారునికి ఆరోగ్యం. భూమి సారాన్ని కాపాడుతూ, పంటలను రక్షించే ఉత్పత్తులను మరింత నాణ్యతతో అందించాలి. అన్ని రాష్ట్రాలలో మా ఉత్పత్తులు అందుబాటులోకి రావాలి. త్వరలోనే పరిశోధనలు చేసి, కొత్త ఉత్పత్తులను కూడా మార్కెట్లోకి తీసుకురావాలనే ప్రణాళిక ఉంది.

ప్రశ్న: రైతులకు మీరు ఏ సందేశంఇవ్వాలనుకుంటున్నారు?

వెంకటరమణ రాయుడు: రైతులు ధైర్యంగా ఉండాలి. ఆర్గానిక్ పద్ధతిలో కూడా అధిక దిగుబడి సాధ్యమే. భూమిని సారవంతంగా ఉంచితే, పంటలు సహజంగా బలపడతాయి. మా ఉత్పత్తులను ఒకసారి వినియోగించి పరీక్షించండి. పెస్టిసైడ్స్ లేకుండా కూడా మీరు మంచి లాభం పొందగలరని మేము హామీ ఇస్తున్నాం.

ఎన్ఐపిహెచ్ఎం సర్టిఫికేట్ రూపంలో వైకె లాబరేటరీస్ అందుకున్న ఈ అరుదైన గౌరవం, ఆర్గానిక్ వ్యవసాయానికి కొత్త దారులు చూపుతోంది. రైతుల విశ్వాసం, వినియోగదారుల ఆరోగ్యం %–% ఈ రెండు పునాదులపై ముందుకు సాగుతున్న ఈ సంస్థ, భవిష్యత్తులో భారత వ్యవసాయానికి మార్గదర్శకంగా నిలవనుందనే నమ్మకం స్పష్టంగా కనిపిస్తోంది.

ఎల్ బి నగర్: తెలంగాణ గీతం: ఆగస్టు 28

ఎల్బినగర్ లో అజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని మొదటి రోజు పూజ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మొదటిరోజు పూజకు వివిధ కాలనీల నుండి భక్తులు భారీగా హాజరయ్యారు,గత 27 సంవత్సరాలుగా ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నామని, తమ గణనాథని వద్ద పూజలకు భక్తులు ప్రతిరోజు బారులు తీరతారని ఆజాద్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తెలిపారు.

హయత్ నగర్బీతెలంగాణ గీతం:ఆగస్టు 28.
పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం కాలనీ లో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి పూజలు...

గణనాధుడు ఆశీస్సులు బియన్ రెడ్డి ప్రజలపై ఉండాలి: మొద్దు లచ్చి రెడ్డి

బి.యన్.రెడ్డి,(తెలంగాణ గీతం) : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శాంతి వనం కాలనీ లో నెలకొల్పిన మహా గణనాధుని విగ్రహమును బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి స్వామి వారిని సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హరిహర పురం కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్, శాంతి వనం కాలనీ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్, మునిల్,జనరల్ సెక్రటరీ ఫణిందర్,ట్రెజరర్ గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి ఆశీస్సులు నియోజక వర్గ ప్రజలపై ఉండాలి దండెం రాంరెడ్డి

ఇబ్రహీంపట్నం,28(తెలంగాణ గీతం) వినాయక చవితి సందర్భంగా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్ పేట్ లోని నవ భారత్ యూత్ మరియు కింగ్స్ యూత్ గణనాథులను దర్శించుకొని గణనాథుని తొలిపూజ కార్యక్రమాలలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గక వర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దండెం మాధవి రాంరెడ్డి దంపతులు.ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకున్నారు.ఈ పూజ కార్యక్రమంలో గోషికా గిరీష్, ఠాకూర్ మహదేవ్ సింగ్, రాయబండి చంద్రశేఖర్ చారి, లింగోజీ విజయ్ కుమార్ చారి, రాయబండి చక్రపాణి, మర్యాల బాలరాజు, ఠాకూర్ కరణ్ సింగ్ , ముత్తడి మల్లారెడ్డి, ముదిగొండ లక్ష్మణ్, సిమ్లా జంగారెడ్డి, సిమ్లా అంజిరెడ్డి, సురకంటి రాజశేఖర్ రెడ్డి , గోషికా శేఖర్, రాయబండి సుదర్శన్ చారి, సిమ్లా బాలమణి, రాయబండి వెంకయ్య చారి, ఎరుకలి ప్రవీణ్ గౌడ్, రాయబండి బ్రహ్మ చారి, బుర్ర శంకర్ గౌడ్, గంజి శివ కుమార్, బుర్ర మనీష్ గౌడ్, రాయబండి నరేందర్ చారి, ఎరుకలి ప్రదీప్ గౌడ్, శ్రీధర్ గౌడ్, నీరజ్ గౌడ్, సావిత్రమ్మ, జనమ్మ, కల్పన, భార్గవి, ప్రియాంక, లక్ష్మీ, జయమ్మ, మణెమ్మ, మంజుల, శ్రీలక్ష్మి, కమలమ్మ మరియు తదితర సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

ప్రకృతి వనం కాలనీలో గణపతి పూజలు ఘనంగా

కాలనీ వాసుల ఉత్సాహం, భక్తి శ్రద్ధలతో ఆలయ వాతావరణం

హయత్‌నగర్, ఆగస్టు 28 (తెలంగాణ గీతం):

తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ప్రకృతి వనం కాలనీలో వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రద్ధాభక్తులతో వాసులు గణపతిని ఆరాధించారు. మహిళలు, పిల్లలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలకు మరింత అందాన్ని చేకూర్చారు. కుటుంబ సమేతంగా కాలనీవాసులు వినాయకునికి మొక్కులు పెట్టారు. ఈ సందర్భంగా కాలనీలో భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలు పాల్గొన్న వినాయక నృత్యాలు, పాటలు వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. కార్యక్రమం విజయవంతం కావడానికి సంఘ సభ్యులు ప్రత్యేకంగా కృషి చేశారు. కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా గణపతి ఉత్సవాన్ని సామూహికంగా జరుపుకోవడం పట్ల సంతోషంగా ఉంది. కాలనీ వాసుల ఐక్యత, భక్తి భావం ఈ ఉత్సవానికి మరింత విశిష్టతని చేకూర్చింది" అని పేర్కొన్నారు.



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి 12వ వార్డు బృంధవన్ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక మహిళ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా గణనాధుడు వేడుకలు.
ఇబ్రహీంపట్నం,తెలంగాణ గీతం

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బృందావన్ కాలనీలో విగ్రహ దాత వరికుప్పల యాదయ్య పద్మ అధ్వర్యంలో ఘనంగా గణనాథుడు పూజ.
ఇబ్రహీంపట్నం,తెలంగాణ గీతం

ఓటరి లిస్ట్ కుస్తీలు

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ ఆందోళన తెలంగాణలో తేడా కొడుతోందా? ఆ పార్టీ డిఫెన్స్‌లో పడే పరిస్థితి వస్తోందా? బీజేపీ రివర్స్ అటాక్ మొదలు పెట్టిందా? అందుకు సమాధానం చెప్పుకోవడం ఇక్కడి అధికార పార్టీ నేతలకు ఇబ్బందిగా మారిందా? అంటే ఔననే సమాధానమే వస్తోందిదేశ వ్యాప్తంగా ఓట్ చోరీ ఆందోళనతో ఓ రేంజ్‌లో జనంలోకి వెళ్ళే ప్లాన్‌లో ఉంది కాంగ్రెస్ పార్టీ. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న బీహార్‌లో బైక్ ర్యాలీలు, ఇతర ఆందోళనలతో హోరెత్తిస్తున్నారు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ. మిగతా చోట్ల ఎలా ఉన్నా? తెలంగాణలో మాత్రం ఈ విషయంలో రచ్చ అయ్యేట్టు కనిపిస్తోందంటున్నారు పరిశీలకులు. ఇక్కడ హస్తం మీదికి బాణాలు ఎక్కుపెడుతోంది కమలం.లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగి ఉంటే? అంతకు ఆరు నెలల ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మీరెలా గెలిచారు? మీకు అధికారం ఎలా వచ్చింది? ఆ ఆరునెలల వ్యవధిలో స్వల్ప మార్పులే తప్ప ఓటర్స్ లిస్ట్‌లో భారీ మార్పులేవీ జరగలేదు కదా అని ప్రశ్నిస్తున్నారు కమలం నాయకులు. దొంగ ఓట్లను తొలగించి మళ్ళీ అసెంబ్లీ ఎన్నికలకి సిద్ధమా అని కూడా సవాల్ చేస్తున్నారు. దీంతో? తెలంగాణ వరకు ఒక రకంగా కాంగ్రెస్ డిఫెన్స్‌లో పడ్డట్టే కనిపిస్తోందని అంటున్నారు. ఈ వ్యవహారంలో ఆ పార్టీ ఇతర రాష్ట్రాల్లో ఏం మాట్లాడినా? నడుస్తుందేమోగానీ? ఇక్కడ, అధికారంలో ఉన్న రాష్ట్రంలో అలా నడవకపోవచ్చన్న అభిప్రాయాలు పెరుగుతున్నాయి.

ఆచితూచి మాట్లాడకుంటే ఎదురు దెబ్బలు తగులుతాయన్న సలహాలు సైతం వినిపిస్తున్నాయి. అయితే?పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఓట్ చోరీ తుట్టెను కదిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ కి పాల్పడిందని? దొంగ ఓట్లతోనే 8 ఎంపీ సీట్లు గెలిచిందని ఆరోపించారాయన. పీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు బీజేపీ గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల సంగతి ఏంటని, రాష్ట్రంలో దొంగ ఓట్లతోనే గెలిచారా అని ప్రశ్నిస్తోంది.ఇక,